# వైఎస్‌ఆర్ ఆసరా పథకాన్ని క్యాంప్ కార్యాలయంలో కంప్యూటర్ బటన్ నొక్కి లాంఛనంగా ప్రారంభించిన సీఎం శ్రీ వైఎస్ జగన్

- దేశ  చరిత్రలో ఎక్కడా ఎప్పుడూ జరగని విధంగా నామినేటెడ్ పనులు, పదవుల్లో యాభై శాతం మహిళలకు హక్కు కల్పిస్తూ చట్టం చేసిన ప్రభుత్వం మనదే.
- కాపు, తెలగ, బలిజ సామాజికవర్గాలకు చెందిన 45-60 ఏళ్ళ లోపు అక్కచెల్లెమ్మలకు...
- కాపునేస్తం కింద  ఏటా రూ.15వేల చొప్పున అయిదేళ్ళలో రూ.75వేలు అందిస్తున్నాం.
- దీనికి సంబంధించి మొదటి ఏడాది చెల్లింపులు కూడా జరిగాయి.

- అక్కచెల్లెమ్మలు బాగుంటేనే, రాష్ట్రంలోని ప్రతి కటుంబం బాగుంటుందని నమ్మిన వ్యక్తిని నేను:సీఎం
- దేశ చరిత్రలో ఎక్కడా జరగని విధంగా రాష్ట్రంలో అక్కచెల్లెమ్మల పేరు మీద 30 లక్షల ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సంకల్పించాం
- గిట్టని వారు తమ పునాదులు కదిలిపోతాయనే భయంతో కోర్ట్‌ల్లో కేసులు వేసి దానికి ఇబ్బందులు కల్పిస్తున్నారు.
- దేవుడి దయతో ఆ ముప్పై లక్షల అక్కచెల్లెమ్మలకు వారి పేరు మీదే పట్టాలు, రిజిస్ట్రేషన్‌తో సహా అందిస్తాం.
- గర్భవతులుగా వున్న దశ నుంచి ప్రతి దశలోనూ అక్కచెల్లెమ్మలకు
- అరవై ఏళ్ళు దాటిన వృద్దులు, వంటరి మహిళలకు గతంలో రూ.వెయ్యి పెన్షన్ ఇచ్చేవారు.
- అదికూడా అందరికీ అందేది కాదు..  ఏ కొందరికో ఇచ్చేవారు.
- ఎన్నికల ముందు వరకు ఈ రాష్ట్రంలో ఇచ్చిన మొత్తం పెన్షన్లు 44 లక్షలు
- ఈ రోజు రాష్ట్రంలో 60 లక్షల మందికి నెలకు రూ.2250 చొప్పున నెలకు సుమారు 1500 కోట్లు ఖర్చు చేస్తున్నాం.
- నెల ఒకటో తేదీన అది ఆదివారం అయినా సరే గ్రామ వాలంటీర్ ఇంటికి వచ్చి అవ్వల చేతుల్లో డబ్బులు పెడుతున్నారు.

-దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా రక్షణ కోసం దిశా చట్టం చేశాం.
- మహిళలపై ఎవరైనా అత్యాచారలు, వేధింపులకు పాల్పడితే కఠినమైన శిక్షలు వుంటాయని స్పష్టం చేశాం.
- మహిళలపై అత్యాచారాలు, వేధింపుల కేసుల్లో 7 పనిదినాల్లో పోలీస్ దర్యాప్తు, రెండు వారాల్లో కోర్ట్ విచారణ పూర్తి చేసి, అవసరమైతే నేర తీవ్రతను బట్టి మరణశిక్ష వరకు విధించేలా చట్టాలు వుండాలని నిర్ణయించాం.
- ఇందుకు గానూ కేంద్రం ఆమోదానికి కూడా ప్రతిపాదనలు పంపించాం.

- మహిళల రక్షణ కోసం దిశా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశాం.

- మహిళల కోసం ఇటువంటి కట్టుదిట్టమైన చర్యలు మన రాష్ట్రంలోనే తీసుకోగలిగామని గర్వంగా చెప్పగలుగుతున్నాను.

- మద్యంను నియంత్రించి కుటుంబాల్లో ఆనందాన్ని నింపేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

- పొరుగు రాష్ట్రాల కన్నా అధికంగా మద్యం ధరలను పెంచి, మద్యం కొనాలంటే షాక్ కొట్టేలా చేశాం.

- రాష్ట్రంలో 43వేల బెల్ట్‌షాప్‌లు, 4380 పర్మిట్ రూపంలను రద్దు చేశాం.

- 33 శాతం మద్యం షాప్ లను మూసేసి, మిగిలినవి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచేలా చర్యలు తీసుకున్నాం.

- మద్యం విక్రయాల సమయాలు తగ్గిస్తూ మద్య నియంత్రణ దిశగా అడుగులు వేస్తున్నాం.

- మద్యంను నియంత్రిస్తూ... అక్కచెల్లెమ్మలకు తోడుగా వుండే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం మనదే అని గర్వంగా చెబుతున్నాను.

- ఈ పథకాల ద్వారా  మహిలా స్వావలంభన, విద్యా, ఆరోగ్య, సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధి సాధ్యపడుతుంది.

- మహిళా స్వేచ్చకు, వారి నిర్ణయాధికారం, జీవన ప్రమాణాల్లో పెరుగుదలకు ఈ పథకాలు బాటలు వేస్తాయి.

-21 శతాబ్దంలో ఆదునిక భారతీయ మహిళ ఎపిలో ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటింటా కనిపించాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నా: సీఎం

- మహిళలకు వారి చదవులు, వారి పిల్లల చదువులు, పురుషులతో సమానంగా ...

- వారికి అన్ని అవకాశాలు అందే విధంగా ప్రతి దశలోనూ చర్యలు తీసుకుంటున్న...

- మహిళా పక్షపాత ప్రభుత్వం మనది.

- మూడు కోట్ల అక్కచెల్లెమ్మలు, వారి బిడ్డల భవిష్యత్తు కోసం చేయగలిగిందంతా చేస్తున్నాం.